క్లుప్తంగా

రేపు పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సంస్మరణ సభ

సూర్యాపేట : రైతు కుటుంబంలో జన్మించి ఉన్నతమైన పోలీసు ఉద్యోగం సాధించి స్ఫూర్తిదాయకంగా నిలిచిన పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సంస్మరణ సభను ఈ నెల 22న స్థానిక త్రివేణి ఫంక్షన్‌ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ కన్వీనర్‌ నూకల సుదర్శన్‌రెడ్డి, కో–కన్వీనర్‌ పర్వతం శ్రీధర్‌ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌, ఎంపీ నలమాద ఉత్తమ్‌ కుమార్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

గోవుల పంపిణీ



వెలిశాలలో గోవులను పంపిణీ చేస్తున్న మహేష్‌ అగర్వాల్‌

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో 10 మంది రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్‌ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్‌ అగర్వాల్‌ శుక్రవారం పోతన గోశాల ఆధ్వర్యంలో 20 కోడె దూడలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరవింద్‌, సూపరింటెండెంట్‌ దుర్గం రోజా, ఏడుకొండల్‌రావు, మల్లయ్య, దేవేందర్‌ పాల్గొన్నారు.

ఎంపీపీ పరామర్శ



పరామర్శిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

పెన్‌పహాడ్‌ : మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన వీరబోయిన గంగమ్మ సీఎం రిలీఫ్‌ ఫండ్‌ సాయంతో ఇటీవల గుండె ఆపరేషన్‌ చేయించుకోగా శుక్రవారం ఎంపీపీ నెమ్మాది భిక్షం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్‌ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌ బొల్లక్కసైదమ్మబొబ్బయ్య, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, పల్లె సైదులు, సోమయ్య, సొడయ్య, నరేందర్‌, సందీప్‌, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు అమలుచేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : జర్నలిస్టులపై జరుగుతున్న వేధింపులు, దాడుల విషయంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్‌ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్‌ మాదిగ కోరారు. ఫిబ్రవరి 6న ఢిల్లీలోని జంతర్‌ మంతర్‌ వద్ద నిర్వహించే ధర్నా కరపత్రాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వల్దాస్‌ ప్రవీణ్‌, వస్కుల జయరాజ్‌, రెడ్డి భిక్షం, కనుకు రవి, మామిడి శ్రావణ్‌కుమార్‌, వడ్డే వెంకయ్య, మామిడి శంకర్‌, గుడిపూరి ప్రభాకర్‌, నందిపాటి సైదులు పాల్గొన్నారు.

వాలీబాల్‌ సామగ్రి పంపిణీ



వాలీబాల్‌ సామగ్రి అందిస్తున్న ట్రస్ట్‌ సభ్యులు

చివ్వెంల : మండల పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్‌ ఆధ్వర్యంలో శుక్రవారం వాలీబాల్‌ సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఉప్పల లక్ష్మీకాంతయ్య, మేకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ సామగ్రి..

మండల పరిధిలోని ఐలాపురం గ్రామంలో నిర్మించిన ఓపెన్‌ జిమ్‌ కోసం సర్పంచ్‌ బోడపట్ల సునీత శ్రీనివాస్‌ శుక్రవారం పలు రకాల వ్యాయామ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్‌, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో శ్రేయోభిలాషి ట్రస్టు

భానుపురి : శ్రేయోభిలాషి ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ట్రస్ట్‌ జిల్లా కోఆర్డినేటర్‌ పుప్పాల లక్ష్మీకాంతయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు వారికి క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కుడ కుడ జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రికెట్‌ కిట్టు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ట్రస్ట్‌ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్‌ మేకల సైదులు, తదితరులు ఉన్నారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం



శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం

- ఖోక్యానాయక్‌తండాలో పెచ్చులూడుతున్న పాఠశాల భవనం
- పక్కన ఉన్న ఇంటి ఖాళీ స్థలంలో కూర్చుని విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు
- నూతన భవనం నిర్మించాలని గ్రామస్తుల వేడుకోలు



పాఠశాల పక్కన ఉన్న ఇంట్లో ఖాళీ స్థలంలో కూర్చున్న విద్యార్థులు

తిరుమలగిరి : ప్రైవేట్‌ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తామని చెబుతున్న అధికారులు, పాలకులు శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలపై దృష్టి సారించడం లేదు. తిరుమలగిరి మండలం ఖోక్యానాయక్‌ తండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఈ పాఠశాలలో ప్రస్తుతం 14 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో 1 నుంచి 5 వరకు తరగతులు కొనసాగుతున్నాయి. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి స్లాబ్‌ పై కప్పు పెచ్చులూడి పడుతుండటంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. కొద్దిపాటి వర్షం వచ్చినా కురుస్తోందని వాపోతున్నారు. విధి లేని పరిస్థితుల్లో పక్కనే ఉన్న ఇంటి ఖాళీ స్థలంలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు.

ప్రైవేట్‌ పాఠశాలలకు మొగ్గు..

ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు లేకపోవడం, పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో ఈ ఖోక్యానాయక్‌ తండా గ్రామం నుంచి సుమారు 30 మంది విద్యార్థుల తల్లిదండ్రులు తిరుమలగిరి, కొడకండ్లలోని ప్రైవేట్‌ పాఠశాలలకు తమ పిల్లలను పంపిస్తున్నారు. దీంతో విద్యార్థులకు ఆర్థిక భారం, దూర భారం తప్పడం లేదు. అధికారులు స్పందించి పాఠశాలలోని శిథిల భవనాలు తొలగించి నూతన గదులు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నూతన గదులు నిర్మించాలి

గ్రామంలోని పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. స్లాబ్‌ పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షం వస్తే పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి నూతన గదులు నిర్మించాలి.

– గుగులోతు లలిత, ఖోక్యానాయక్‌ తండా

టీపీయూఎస్‌ క్యాలెండర్‌, డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌ పర్సన్‌ గుజ్జా దీపిక

సూర్యాపేటటౌన్‌ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్‌) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌ పర్సన్‌ గుజ్జా దీపిక, జెడ్పీ సీఈఓ సురేష్‌, టీపీయూఎస్‌ జిల్లా అధ్యక్షుడు పర్వతం సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేష్‌, బెల్లంకొండ రాంమూర్తి, లింగంపల్లి హరిప్రసాద్‌, బ్రహ్మచారి, ప్రభాకర్‌, శ్రీనివాసరావు, సతీష్‌, లలితకుమారి, రజని, సువర్ణలక్ష్మి, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది తిరుపతి

అర్వపల్లి : దళిత బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని హైకోర్టు సీనియర్‌ న్యాయవాది, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ దందోలు తిరుపతి అన్నారు. శుక్రవారం అర్వపల్లిలో జరిగిన బీఎస్పీ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులను మోసం చేయడానికే దళితబంధు, మూడెకరాల భూపంపిణీ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో స్థానిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్‌ ప్రవీణ్‌కుమార్‌ నాయకత్వంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. మండల ఇన్‌చార్జ్‌ చెరుకుపల్లి లక్ష్మణ్‌ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్‌యాదవ్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీను, కమటం శోభ, రాములు, రామస్వామి, మహేష్‌, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు

- సూర్యాపేట మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆవేదన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

సూర్యాపేట రూరల్‌ : గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో రేషన్‌ దుకాణాలు లేకపోవడంతో పక్క గ్రామాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన వస్తోందని అన్నారు. అనంతరం ఇమాంపేట ఎంపీటీసీ మామిడి కిరణ్‌ మాట్లాడారు. ఎంపీటీసీలు అందరూ రాకముందే సమావేశాన్ని ప్రారంభించడం సరికాదన్నారు. ఎంపీటీసీ బాలాజీ, సర్పంచ్‌ రామసాని రమేష్‌నాయుడులు మాట్లాడుతూ ధరణిలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాజానాయక్‌తండా సర్పంచ్‌, ఎంపీటీసీలు మాట్లాడుతూ కాసరబాద పీహెచ్‌సీలో గర్భిణులకు సరైన వైద్యం అందడం లేదని అన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ జీడి భిక్షం మాట్లాడుతూ పీహెచ్‌సీ వైద్యులు అందుబాటులో ఉంటూ 24 గంటలు వైద్యం అందించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆ తండాల్లో పశువులు లేవు సార్‌..!

మండల పశు వైద్యాధికారి బిట్టు గోపి మూడు నెలల కాలంలో పశువులకు చేసిన వైద్యం లెక్కలను సమావేశంలో చదివి వినిపిస్తున్నాడు. ఈ క్రమంలో రామ్లాతండా, రూప్లాతండాల్లో ఒక్క పశువు కూడా లేదా అని ఎంపీపీ రవీందర్‌రెడ్డి పశువైద్యాధికారిని ప్రశ్నించారు. దీనికి పశువైద్యాధికారి ఈ తండాల్లో పశువులు లేవని చెప్పడంతో అందరూ ముక్కున వేలేసుకున్నారు. అదేంటి వింత సమాధానం చెబుతున్నావు.. ఈ తండాల్లో గొర్రెలు, మేకలు, గేదెలు ఏమి లేవా అని మరోమారు ప్రశ్నించగా.. లేదు సార్‌.. మేము ఆ తండాల్లోకి వెళ్లినప్పుడు అవి ఉండడం లేదని వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో ఎంపీపీ మాట్లాడుతూ మీ పనితీరు మార్చుకోవాలని పశువైద్యాధికారిని మందలించారు. మీరు వెళ్లినప్పుడు పశువులు లేకుంటే మరుసటి రోజు వెళ్లి పశువులకు వైద్యం చేయాలని సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నూతనకల్‌ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాళ్లసింగారంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్‌ నిధుల ద్వారా రూ.15లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లోని మౌలిక సమస్యలను గుర్తించి అంశల వారీగా వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ చూడి లింగారెడ్డి, ఉప సర్పంచ్‌ మరికంటి పరమేష్‌, పన్నాల సైదిరెడ్డి, తాడూరి లింగయ్య, జటంగి వెంకన్న, తాడూరి సైదులు, చెవగాని యాదగిరి, తండు మహేష్‌, మరికంటి సైదులు, శ్రీహరి, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితరులు

విభజన హామీల సాధనలో విఫలం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టీజేఎస్‌ నాయకులు

భానుపురి : కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాతో పాటు తెలంగాణ విభజన హామీల సాధనలో సీఎం కేసీఆర్‌ విఫలమయ్యాడని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ ధర్మార్జున్‌ అన్నారు. తెలంగాణ జన సమితి అధినేత కోదండరాం ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌ మంతర్‌ వద్ద నిర్వహించే దీక్ష వాల్‌ పోస్టర్‌ను శుక్రవారం స్థానిక అంబేద్కర్‌ విగ్రహం వద్ద జనసమితి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్‌ మోసాలను దేశ వ్యాప్తంగా ఎండగడుతూనే.. విభజన హామీల సాధన కోసం జనవరి 30న జంతర్‌ మంతర్‌ వద్ద దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జనవరి 31న టీఆర్‌ఎస్‌ తొమ్మిదేళ్ల పాలన.. అభివృద్ధి–వాస్తవాలు అనే అంశంపై సెమినార్‌ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్‌, జిల్లా అధ్యక్షుడు మంద్ర మల్లయ్య, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్‌, పట్టణ అధ్యక్షుడు బంధన్‌ నాయక్‌, లీగల్‌ సెల్‌ జిల్లా కన్వీనర్‌ కుంచం చంద్రకాంత్‌, మైనార్టీ సెల్‌ జిల్లా కన్వీనర్‌ రఫీ, విద్యార్థి సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌ సింగ్‌, సుమన్‌ నాయక్‌, యాకూబ్‌ రెడ్డి మల్సూర్‌, గురులింగం, ఖలీల్‌, మట్టే నగేష్‌, వలికి రాజు పాల్గొన్నారు.

దేవరపెట్టె మహాయాత్ర పోస్టర్‌ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : పెద్దగట్టు జాతర సందర్భంగా నేడు నిర్వహించే దేవరపెట్టె మహాయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పయ్యావుల వెంకన్న, కడెం మల్లయ్య, జినుకల లింగయ్య, యాదగిరి, నగేష్‌, అవిలయ్య, లింగయ్య, శ్యామ్‌, కోటిలింగం, కొండయ్య, మల్లయ్య, పరమేష్‌, కిరణ్‌, రమేష్‌ పాల్గొన్నారు.

విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్తు



విద్యార్థులకు పలకలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ

తుంగతుర్తి : విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌ అన్నా రు. పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగలి శ్రీపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేక్‌ కట్‌ చేశారు. అనంతరం విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. దాతలు ఇస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర జనరల్‌ సెక్రటరీ కమలాకర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్‌ గుడిపాటి సైదులు, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు రామ్మోహన్‌రావు, ధర్మారపు వెంకటయ్య, చంద్రశేఖర్‌, రామలింగారెడ్డి, ఎంఈఓ బోయిని లింగయ్య, హెచ్‌ఎం రామతార, ఎర్ర హరికిషన్‌, రవీందర్‌, చంద్రశేఖర్‌, మధు, గురువయ్య, వెంకట్‌రెడ్డి, ఖాజాసాబ్‌, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, గ్రామస్తులు రాములు, జలేందర్‌, సోమేష్‌, కమలాకర్‌, యాదగిరి, ప్రసాద్‌, వెంకన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ వీరప్రసాద్‌ జన్మదిన వేడుకలు



జెడ్పీటీసీ వీరప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యుడు దావుల వీరప్రసాద్‌ యాదవ్‌ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరప్రసాద్‌ హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ను కలవగా ఎమ్మెల్యే అతడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అర్వపల్లి వైజంక్షన్‌లో 1000 మందికి అన్నదానం చేశారు. కాగా వీరప్రసాద్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్‌ నాయకులు కలిసి కేక్‌ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో స్థానిక యోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్‌, దేవస్థానం చైర్మన్‌ సీహెచ్‌.విద్యాసాగర్‌, సర్పంచ్‌ బి.సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్‌, ఉపసర్పంచ్‌ పులిచెర్ల ప్రభాకర్‌, ప్రభు, కడారి నరేష్‌, బత్తుల వెంకటేశ్వర్లు, కోనేటి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరుతున్న నాయకులు

మద్దిరాల : మండల పరిధిలోని మామిళ్లమడవ గ్రామానికి చెందిన ధరావత్‌ ఎలేందర్‌, బాల, అంగోత్‌ ఉప్పలయ్య, బొలగాని వాసులు శుక్రవారం కాంగ్రెస్‌ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారిని బీఆర్‌ఎస్‌ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లు కళింగారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల యువజన నాయకుడు మల్లు ఉపేందర్‌రెడ్డి, ఉప్పుల గంగయ్య, జలేందర్‌, సరేందర్‌రెడ్డి, గణేష్‌, మల్సూర్‌, లింగమల్లు, కోటయ్య, భిక్షంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ సదస్సును జయప్రదం చేయాలి



పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : ఫిబ్రవరి 1న తిరుమలగిరి పట్టణంలో జరిగే ఐఎఫ్‌టీయూ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్‌ భూక్య రాంజీ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గులాం, కోమిరే రమేష్‌, పుప్పాల అంజయ్య, వాజిద్‌, ధరావత్‌ సునీల్‌, చెరుకు సైదులు, శోభన్‌, సందీప్‌ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక



భానుపురి : నూతనంగా ఎన్నికైన సభ్యులు



లింగయ్య, గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు



రామయ్య, గోపాలమిత్ర ప్రధాన కార్యదర్శి

భానుపురి : రిఫ్రిజిరేటర్‌ అండ్‌ ఏసీ రిపేర్‌ యూనియన్‌ సూర్యాపేట పట్టణ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈట్టమల్లు సైదులు, ఉపాధ్యక్షుడిగా బద్దం శంకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా చెన్ను సుధాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌, ప్రవీణ్‌, మల్లేష్‌, ఖాజా మొయినుద్దీన్‌, శంకర్‌, పవన్‌, కృష్ణ, రాజు, నజీర్‌, నరేష్‌ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గోపాలమిత్రల కమిటీ ఎన్నిక

సూర్యాపేట జిల్లా గోపాలమిత్ర బీఆర్‌ఎస్‌కేవీ అనుబంధం నూతన కమిటీని శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్‌ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా అల్దాసు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా మెరుగు రామయ్య, కోశాధికారిగా డి.వెంకన్న నాయక్‌, ఉపాధ్యక్షులుగా వెంకన్న, బి.వెంకటేశ్వర్లు, ఎస్‌.శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు చెంబులింగం యాదవ్‌, సీనియర్‌ గోపాలమిత్ర శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పగిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్‌ యువజన సంఘం కమిటీ..

తిరుమలగిరి : తాటిపాములలో జై భీమ్‌ యువజన సంఘం నూతన కమిటీని వ్యవస్థాపక అధ్యక్షుడు తాటిపాముల భిక్షం అధ్యక్షతన శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెవిటి జాషువా, ఉపాధ్యక్షులుగా బాకి మహేష్‌, బాకి హర్షవర్ధన్‌, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర నరేష్‌, సంయుక్త కార్యదర్శిగా బి.హరీష్‌, కోశాధికారిగా అరవింద్‌, క్రీడల కార్యదర్శిగా సంతోష్‌, సురేష్‌, గౌరవ సలహాదారుడిగా గణేష్‌ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎల్లయ్య, శ్రీనివాస్‌, భిక్షం, రమేష్‌ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



పెన్‌పహాడ్‌ : జల్మాలకుంట తండాలో కంటి వెలుగును పరిశీలిస్తున్న ఎంపీపీ భిక్షం

పెన్‌పహాడ్‌ : పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. శుక్రవారం జల్మాలకుంట తండాలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్‌ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌ ధీరావత్‌ రేచల్‌, ప్రత్యేక అధికారి సంతోష్‌కుమార్‌, ఎంపీడీఓ శ్రీనివా స్‌, ఎంపీఓ నరేష్‌, తూముల ఇంద్రసేనారావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజ్‌ చేసిన ఇసుక తరలింపు



అక్రమార్కులు తరలించిన ఇసుక

నూతనకల్‌ : యథేచ్ఛగా ఇసుక దందా అనే శీర్షికన ఈ నెల 10న సాక్షిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామ శివారులో పాలేరు వాగు వద్ద అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను సీజ్‌ చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆ తర్వాత ఇసుకకు ఎలాంటి వేలంపాట చేపట్టలేదు. దీంతో సీజ్‌ చేసిన ఇసుకను అక్రమదారులు మళ్లీ తరలిస్తున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ వారు పట్టించుకోవడం లేదనిద స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు మామూళ్లు పుచ్చుకొని ఇసుకను తరలించడానికి సహకరిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. సీజ్‌ చేసిన ఇసుకకు వేలం నిర్వహించాలని కోరుతున్నారు.

పేదలకు ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన వల్లపు ప్రవీణ్‌ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆరాధ్య ఫౌండేషన్‌ చైర్మన్‌ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్‌ శుక్రవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు తన్నీరు మహేష్‌, తునికి బద్రి, కట్కోజు నాగరాజు, మధు, వెంకటనారాయణ, రవికుమార్‌, వెలుగు వీరన్న, కోడి వెంకన్న, రాంబాబు, శ్రీను, బాబు రావు, లోకేష్‌, వెలుగు అంజయ్య, వెలుగు జనార్దన్‌, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్‌ : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కార్యకర్తకు భువనగిరి పార్లమెంట్‌ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో రూ. 50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాండవుల లింగయ్య, మద్దిరాల ఎంపీటీసీ మాద్దా అనిత కృష్ణమూర్తి, భద్రు, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.



మద్దిరాల : మృతుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తాదోజు వాణి శ్రీకాంత్‌రాజ్‌



నూతనకల్‌ : హైదరాబాద్‌లో ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

ఘనంగా శ్రీ సీతారాముల రథయాత్ర



రథయాత్రను ప్రారంభిస్తున్న డీసీఎంఎస్‌ చైర్మన్‌

సూర్యాపేట రూరల్‌ : శ్రీరామచంద్ర విజయోత్సవ యాత్ర సూర్యాపేటలోని బాషానాయక్‌ తండాలోని శ్రీ ఆంజనేయ స్వామి గుడి వద్ద మహిళల కోలాట నృత్యాలతో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఆలయం వద్ద విజయోత్సవ రథయాత్రను ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్‌ చైర్మన్‌ వట్టె జానయ్య యాదవ్‌ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ వట్టె రేణుక, బాణోతు జాను, పెద్దబోయిన జానకిరాములు, రాగం లింగయ్య, ఉప్పునూతన కోటేష్‌, నాని యాదవ్‌, ఇస్కాన్‌ అధ్యక్షులు మహా శృంగ దాస, ఇస్కాన్‌ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో ఉన్న ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి పాపారావు– రోహిణి దంపతుల కుమార్తె ఉదాంతిక పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మానసిక దివ్యాంగులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్‌ కట్‌ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్‌, నాయకులు అలవాల నరేష్‌, కేశగాని రమేష్‌, పోలంపల్లి ఉపేందర్‌, సురగాని పరశురాం, కోరుట్ల దినేష్‌, సట్టు కోటేశ్వరరావు, సురగాని నరేష్‌, మని, ఆకాష్‌ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మునగాల : మునగాల మండల పరిషత్‌ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎలక బిందు అధ్యక్షతన మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విధిగా హాజరుకావాలని ఆయన సూచించారు.